వైద్య విద్యార్థుల నిరసన

రామంతాపూర్, ఆగస్టు 16 : కోల్‌కతాలో పీజీ వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనను నిరసిస్తూ శుక్రవారం రామంతాపూర్ ప్రభుత్వ హోమియో కళాశాలలో వైద్యవిద్యార్థులు కళాశాల ఎదుట ప్లకార్డులు పట్టుకొని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అక్కడి ప్రభుత్వం దోషులను గుర్తించి తగిన శిక్షపడేలా చూడాలని తెలంగాణ ప్రభుత్వ హోమియో పతి రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. పలువురు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

18న ఘట్‌కేసర్‌లో బోనాలు

ఘట్‌కేసర్, ఆగస్టు 16 : ఘట్‌కేసర్‌లో ఈనెల 18న బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పావని తెలిపారు. ఘట్‌కేసర్, బాలాజీనగర్, గాంధీనగర్, వీకర్‌సెక్షన్ కాలనీ, గుంటిగూడెం,అంబేద్కర్‌నగర్, మారుతీనగర్, శివారెడ్డిగూడలోని దేవాలయాల్లో బోనాల ఉత్సవాలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు.

ఏపీఎం సురేశ్‌రెడ్డికి ప్రశంసాపత్రం

కలెక్టర్ గౌతమ్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏపీఎం సురేశ్‌రెడ్డి

ఉప్పల్, ఆగస్టు 16 : శామీర్‌పేటలో రూరల్ డవలప్‌మెంట్ విభాగంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేస్తున్న హబ్సిగూడకు చెందిన బి.సురేశ్‌రెడ్డికి ప్రశంసాపత్రం అందజేశారు. మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా 2023-24 సంవత్సరానికి ఉత్తమ సేవలందించినందుకుగాను ఏపీఎంకు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు

- ఆలయాలు, ఇండ్లల్లో వ్రతం ఆచరించిన మహిళలు

మేడ్చల్, ఆగస్టు 16 : మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల అపార నమ్మకం. అష్టలక్ష్ములు ఒకేసారి పూజించిన ఫలితం దక్కుతుందని పురాణాల్లో చెప్పినట్టు నియోజకవర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్, కీసర మండలాలు, పట్టణాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. ఆలయాలు, పలుచోట్ల సామూహికంగా వ్రతాలు చేశారు. ముత్తైదువులకు పిలిచి పసుపు, కుంకుమ అందజేశారు.

నాచారంలో..

ఉప్పల్ : నాచారం మహాకాళి సైత మహాకాళేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు ప్రేమ్‌కుమార్ నివాసంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ పాల్గొని పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అరవిందకుమార్, శిల్ప, రాజ్‌కుమార్, రమ్యశ్రీ, ప్రవీణ్, వీణ, నేతలు సాయిబాబా, సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రా పరిధిలో..

కాప్రా : మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రావణమాసం రెండో శుక్రవారం నిర్వహించే వరలక్ష్మీ వ్రతాలను కాప్రా, ఏఎస్‌రావునగర్ డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంట్లోనూ పండుగ వాతావరణం నెలకొంది. ఇండ్లను మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. వరలక్ష్మీవ్రతం నిర్వహించిన మహిళలు ఇరుగుపొరుగును ఇంటికి పిలిచి పసుపు, కుంకుమ అందజేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కొన్ని ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించారు.

గోధుమకుంటలో అన్నదానం

కీసర : శ్రావణ మాస ఏకాదశ సందర్భంగా మండలంలోని గోధుమకుంటలో మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఓమాయాః శ్రీ భవతి క్షేత్రంలో మహిళలు

చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న కీసర మాజీ ఎంపీపీ, ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్

రాఘవేంద్రనగర్ కాలనీలో వరలక్ష్మీ వ్రత పూజలు చేస్తున్న మహిళలు

కాప్రా : అమ్మవారికి హారతి ఇస్తున్న మహిళలు

వరలక్ష్మీ పర్వదినాన స్వర్ణకవచ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న మాతానిమిషాంభికా అమ్మవారు. - బోడుప్పల్

మండలంలోని చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అమ్మవారికి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్, కీసర మాజీ ఎంపీపీ మల్లారపు ఇందిరాలక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీసరగుట్ట ఆలయంలో ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి పూజలు చేశారు.

కీసర : భవతి క్షేత్రంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కీసరగుట్టలో అమ్మవారికి పూజలు చేస్తున్న ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ

నాచారంలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, తదితరులు

పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

ఆలియాబాద్‌లో రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

శామీర్‌పేట, ఆగస్టు 16 : మండలంలోని ఆలియాబాద్, బాబాగూడ గ్రామాల్లో దక్షిణ తెలంగాణ మండలం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ మల్లారెడ్డి, భువనగిరి ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్ శుక్రవారం పర్యటించారు. ఆలియాబాద్‌లో వరి పంటను పరిశీలించి పురుగు, తెగుళ్లు, ఎరువుల వాడకం, విత్తన రకాలను రైతులను అడిగి తెలుసుకుని తగిన సలహాలు ఇచ్చారు. బాబాగూడలో కూరగాయలు, పండ్ల తోటలు, వరి పంటను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. కూరగాయాల్లో కూలీల ఖర్చు, మార్కెట్ ధర, విత్తనాలు తదితర వివరాలు తెలుసుకున్నారు. నాణ్యమైన ఉత్పత్తులను వృద్ధి చేసేందుకు అవసరమైన సూచనలు చేశారు.

వ్యవసాయ శాస్త్రవేత్తల వెంట ఏవో రమేశ్, ఏఈవో రవి యాదవ్, రైతులు రాంరెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

శామీర్‌పేట కట్ట మైసమ్మకు వెండి మకర తోరణం

శామీర్‌పేట కట్ట మైసమ్మ అమ్మవారికి వెండి మకర తోరణం అందజేసిన మాజీ కౌన్సిలర్ గండి కృష్ణయాదవ్ కుటుంబసభ్యులు

మేడ్చల్ : విశిష్ట మహిమ గల శామీర్‌పేట కట్ట మైసమ్మ తల్లికి గడ్డి అన్నారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గండి కృష్ణ యాదవ్ దంపతులు 5 కేజీల వెండి మకర తోరణం తయారు చేయించారు. శుక్రవారం గండి కృష్ణ యాదవ్, ఆయన సతీమణి విజయరాణి, కుమారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర యువ జన నాయకుడు గండి సన్నీ యాదవ్ దంపతులు కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రధాన అర్చకుడికి మకర తోరణం అందజేశారు. ఆయన మైసమ్మ తల్లికి మకర తోరణం అలంకరించి గండి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. కట్ట మైసమ్మ అమ్మవారికి మకర తోరణం చేయించడం తమ పూర్వజన్మ సుకృతమని గండి కుటుంబసభ్యులు పేర్కొన్నారు.

'సెరినిటీ'లో విష్ణు సహస్రనామ స్తోత్రపారాయణం

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 16 : విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం అత్యంత ప్రాధాన్యత కలిగిన వైదిక ప్రార్థనల్లో ఒకటని విశ్వ విష్ణు సహస్రనామ సంస్థాన్ సభ్యులు కమలకుమారి, పద్మజారావు, రాధికి మహీంద్రీకర్ అన్నారు. నాగారం సెరినిటీ పాఠశాలలో శుక్రవారం 1000 మంది విద్యార్థులతో విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విష్ణు సహస్రనామ జపించడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి, వసంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్తను ఎప్పటికప్పుడు తరలించండి..

మల్లాపూర్, ఆగస్టు 16 : ఖాళీ స్థలాల్లో చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని కార్పొరేటర్ జె. ప్రభుదాస్ శానిటేషన్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన హెచ్‌బీకాలనీ డివిజన్ కృష్ణానగర్ ప్రధాన రహదారిలో పేరుకుపోయిన చెత్తను జీహెచ్ఎంసీ కార్మికులతో తొలగింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్, ఎస్ఎఫ్ఏలు గోవర్ధన్‌రెడ్డి, సాయి, జవాన్ యాదగిరి, స్థానిక నాయకులు మల్లారెడ్డి, ఆర్‌కే రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు

- జవహర్‌నగర్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్, ఆగస్టు 16: ప్రభుత్వ భూములపై నిఘా పెంచి, కబ్జాల నుంచి కాపాడి ప్రజల అవసరాలకు వినియోగమయ్యేలా చర్యలు తీసుకుందామని రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందికి జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ ఆదేశాల మేరకు జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ అధ్యక్షతన ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్కారు భూములను కొల్లగొడుతున్న కబ్జాదారుల వివరాలు సేకరించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను అమాయక ప్రజలు కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. సమావేశంలో టౌన్ ప్లానింగ్ జూనియర్ అసిస్టెంట్ పాండు, ఆర్ఐలు రమేశ్, విజయేంద్రసాయి, రికార్డ్ అసిస్టెంట్లు కాశీరాం, రవి పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిరంతర కృషి : కార్పొరేటర్

25వ డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్‌కుమార్

జవహర్‌నగర్, ఆగస్టు 16: ఏండ్ల నాటి సమస్యలకు పరిష్కారం చూపి ఎల్లకాలం ఉండేలా చూస్తానని కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్‌కుమార్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని 25వ డివిజన్‌లో కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5లక్షలతో శుక్రవారం భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తున్నానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, గొడుగు వేణు, డివిజన్ అధ్యక్షుడు శేఖర్, సీనియర్ నాయకుడు కోటేష్‌గౌడ్, కాలనీవాసులు అశోక్, రవియాదవ్, ఓంప్రకాశ్, లక్ష్మి, సిద్ధులు, ఉమ, మంగమ్మ, శివ, వినోద్, కవిత,రాములు పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి : కార్పొరేటర్

చర్లపల్లి, ఆగస్టు 16 : డివిజన్ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం విద్యామారుతీనగర్ కాలనీవాసులు జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కలిసి కాలనీలోని సమస్యలను వివరించారు. అనంతరం విద్యా లింగేశ్వర సహిత నల్లపోచమ్మ దేవస్థానం భూమిపూజకు అహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య మారుతి కాలనీలో సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

వైభవంగా వెంకన్నస్వామి బ్రహ్మోత్సవాలు

వెంకన్న సన్నిధిలో గరుడ హోమం నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణాచార్యులు

నేరేడ్‌మెట్, ఆగస్టు 16 :ఆనంద్‌బాగ్ చౌరస్తాలో లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం ఏకాదశిని పురస్కరించుకొని వివిధ పూజలు నిర్వహించారు. భక్తులు వేలాదిగా వచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఏబీ రవీంద్రరెడ్డి తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణాచార్యులు, దేవాలయ క్లర్క్ సంద్ర సుధాకర్, మాజీ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.



శ్రావణ శుక్రవారం సందర్భంగా బోడుప్పల్ కొమరమ్మ ఆలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్ష ఫీజు గడువు పొడగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 16: ఓయూ పరిధిలోని వివిధ పీజీ కోర్సులు పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలి, కాలపరిమితి పూర్తైన వారికి కల్పించిన వన్‌టైమ్ చాన్స్ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంకామ్ (ఐఎస్), ఎంలిబ్ఐఎస్సీ, బీలిబ్ఐఎస్సీ, ఎంసీజే, బీసీజే కోర్సుల్లో 2000 ఏడాది తరువాత చేరినవారు సైతం తమ బ్యాక్‌లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామన్నారు. కోర్సుల అన్ని సెమిస్టర్ల పరీక్ష ఫీజును వచ్చే నెల 28లోగా చెల్లించాలని సూచించారు. రూ.500 అపరాధ రుసుముతో వచ్చే నెల 4గా చెల్లించవచ్చని చెప్పారు. అన్ని కోర్సుల పరీక్షలకు సాధారణ పరీక్ష ఫీజుతో పాటు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్ష విధానంలోనే వారు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పరీక్షలు అక్టోబర్, నవంబర్ నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇతర వివరాలకు www.osm ania.ac.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు.

ఎమ్మెస్సీ డేటా సైన్స్ పరీక్ష తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని ఎమ్మెస్సీ డేటా సైన్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 4 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల వివరాలను www.osmania.ac.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు.

గ్రామాలకు అన్యాయం జరగకుండా చూస్తా

- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేసిన భోగారం బీజేపీ నాయకులు



ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, ప్రజలు

కీసర, ఆగస్టు 16; భోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాలకు అన్యాయం జరుగకుండా చూస్తానని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కీసరను ప్రత్యేక మున్సిపాలిటీగా చేసి వాటిలో భోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాలను కలపాలని భోగారానికి చెందిన బీజేపీ నాయకులు శుక్రవారం ఎంపీ ఈటలకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపీ వెంటనే భోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాలను కీసర మున్సిపాలిటీలో చేర్చాలని కలెక్టర్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి రూరల్ పరిధిలోని గ్రామాలను యథావిధిగా మండలాలకు, అనుబంధ గ్రామాలను మున్సిపాలిటీగా చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కీసర మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, టీడీపీ జిల్లా ఇన్‌చార్జి సుంకరి వెంకటేశ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాగుల అశోక్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు నత్తి శ్రీరాములు ఎం. భాగ్యయ్య, వెంకట్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, ఏ. జగన్, ఏ. నాగరాజు, జీ. శ్రీనివాస్, మురళీ, బుచ్చిరెడ్డి, వేణుగోపాల్, ఆర్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అవుశాపూర్,అంకుశాపూర్, మాదారం గ్రామాలను ఇతర ప్రాంతాల్లో కలపొద్దని ఎంపీ ఈటలకు వినతి

ఘట్‌కేసర్ : మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, మాదారం గ్రామాలను ఇతర ప్రాంతాల్లో కలపొద్దని ఆ గ్రామాల నాయకులు, ప్రజలు శుక్రవారం ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు.గత కొంతకాలంగా ఆయా గ్రామాలను యాదాద్రి జిల్లా బీబీనగర్‌లో విలీనం చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు ప్రవీణ్ రావు, మాజీ ఎంపీటీసీ శోభాదామోదర్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, భానుప్రసాద్, కె.బుచ్చయ్య, కాళీదాస్ గౌడ్ తదితరులు తమ గ్రామాలను ఘట్‌కేసర్ మండలంలోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఎంపీకి విజ్ఞప్తి చేశారు.

మందకృష్ణను కలిసిన నాయకులు

మేడ్చల్, ఆగస్టు 16 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు కుండ భానుచందర్, మారేపల్లి సుధాకర్, తదితరులు శుక్రవారం మంద కృష్ణ మాదిగను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ మంద కృష్ణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటంపై రూపొందించిన పాట ఆవిష్కరణకు రావాలని ఆయన్ను ఆహ్వానించారు.

చికిత్స పొందుతున్న జర్నలిస్టుకు ఆర్థిక సాయం

నేరేడ్‌మెట్, ఆగస్టు 16 : ప్రమాదవశాత్తు కాలికి గాయమై చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ మండే సురేశ్‌కు మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ (518-23) అధ్యక్ష కార్యదర్శులు ఎన్. బాలరాజు, వై. విశాల్ యాదవ్ ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం అరుంధతి దవాఖానాలో చికిత్స పొందుతున్న మండే సురేష్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని రూ. 21,500 చెక్కును అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సునీల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, మనోహర్, పవన్, రాజు, రాజేందర్, ప్రభాకర్, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఉప్పల్, ఆగస్టు 16 : విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉప్పల్, హబ్సిగూడ సబ్‌స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. హబ్సిగూడ ఫీడర్ పరిధిలోని హబ్సిగూడ స్టీట్ నంబర్ 3 నుంచి 7 వరకు, కాకతీయనగర్ ప్రాంతాల్లో ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ రాంరెడ్డి తెలిపారు. గ్రీన్‌హిల్స్ ఫీడర్‌లోని గ్రీన్‌హిల్స్‌కాలనీ, బృందావన్‌నగర్, వసంత్‌విహార్‌కాలనీలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, రవీంద్రనగర్ ఫీడర్ పరిధిలోని రవీంద్రనగర్ రోడ్డు నంబర్ 1 నుంచి 12 వరకు, జెఎస్ఎన్‌కాలనీ, మహేశ్వరీనగర్, ఎస్ఎస్‌నగర్, సెయింట్‌జోసెఫ్ స్కూల్ ఏరియాలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

ఉప్పల్, రామంతాపూర్ పరిధిలో..

శ్రీశ్రీనగర్ ఫీడర్ పరిధిలోని ఆదర్శనగర్, గాంధీనగర్, శ్రీశ్రీనగర్, స్వరూప్‌నగర్, మల్లికార్జున్‌నగర్, భరత్‌నగర్, సెవెన్‌హిల్స్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ ఏఈ నిఖిల్ తెలిపారు. అదేవిధంగా ఉప్పల్ పరిధిలోని బాలకృష్ణనగర్, కేసీఆర్‌నగర్, సాయిక్రిష్ణకాలనీ, శ్రీరామకాలనీ, వెంకటసాయినగర్, శ్రీనగర్‌కాలనీ, అన్నపూర్ణకాలనీ, సాబేరకాలనీ, కురుమనగర్, సత్యనగర్, లక్ష్మిశ్రీకాంత్‌నగర్, కేటీఆర్‌నగర్, భరత్‌నగర్ రోడ్డు నంబర్ 10, శ్రీనగర్‌కాలనీ, కామాక్షిపురం, వాసవినగర్, రాంరెడ్డినగర్, టీవీకాలనీ, గాంధీనగర్, నేతాజీనగర్, అరవింద్‌నగర్, శ్రీరమణపురం, చర్చికాలనీ, జనప్రియ అపార్ట్‌మెంట్స్, జీహెచ్ఎంసీ డంపింగ్‌యార్డు ప్రాంతాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదని ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. హెచ్ఎండీఏ ఫీడర్ పరిధిలోని హెచ్ఎండీఏ లేఅవుట్, కాలభైరవ టెంపుల్, టీఎన్ఆర్‌లేన్, ఉప్పల్ భాగాయత్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు. వీటితోపాటుగా డీమార్ట్‌లేన్, వాసవిలేన్, హెచ్ఎండీఏ లేఅవుట్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నాగారంలో..

మేడ్చల్ కలెక్టరేట్ : విద్యుత్ మరమత్తుల కారణంగా శనివారం) నాగారం పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ కామేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ శిల్పానగర్ ఫీడర్, 11 కేవీ బాబురెడ్డి కాలనీ ఫీడర్, 11 కేవీ ఎస్‌వీ నగర్ ఫీడర్ పరిధి కాలనీల్లో ఉదయం 11 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు.

నారపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో..

ఘట్‌కేసర్ : పోచారం మున్సిపాలిటీ నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జి. ప్రదీప్ కుమార్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు కొర్రెముల,చౌదరిగూడ, వెంకటాపురం, మక్త, తెనుగుగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. మధ్యాహ్నం 12 నుంచి 12:30 గంటల వరకు ఇన్పోసిస్ ప్రాంతంలోని హస్టల్స్, శరణ్య హాల్స్,పోచారం శివాలయం, పోచారం,అన్నానగర్,ఏవీ కన్‌స్ట్రక్షన్, ఒంటి గంట నుంచి 1:30 వరకు మహలక్ష్మిపురం, సప్తగిరి కాలనీ,సురేందర్‌రెడ్డి కాలనీ,బాబానగర్, గణేశ్‌నగర్, నారపల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో..

మల్కాజిగిరి : సర్కిల్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ, మౌలాలి, శివపురం, ఎన్ఎండీసీ కాలనీ, ఆర్‌కే నగర్ 11కేవీ సబ్ స్టేషన్‌ల పరిధి కాలనీల్లో విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

మౌలాలి సబ్‌స్టేషన్ పరిధిలో..

కాప్రా : మౌలాలి సబ్‌స్టేషన్ పరిధిలో 33 కేవీ బాక్స్ పోల్స్ ఏర్పాటు, విద్యుత్‌లైన్ల మరమ్మతు పనుల కారణంగా శనివారం 11కేవీ కృష్ణానగర్ ఫీడర్ పరిధిలోని కృష్ణానగర్, మంగాపురం ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు. అలాగే కృష్ణానగర్ రోడ్ నంబర్లు 8,9,10,11, మోడీ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి ఒ